జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం





హైదరాబాద్, విజయవాడ బుధవారం 15-04-2026 పేజీలు : 6


# అడ్డంగా నరుకుతామన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలపై శ్రీధర్ బాబు వివరణ



రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారం రేపాయి. మంథనిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ కార్యకర్తలను ఎవరైనా బెదిరిస్తే "అడ్డంగా నరుకుతాం" అంటూ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఈ వివాదంపై స్పందిస్తూ వివరణ ఇచ్చారు. రాజ్ ఠాకూర్ శాంతిని కోరుకునే వ్యక్తి అని, ప్రస్తుతం కాంగ్రెస్ కార్యకర్తలను చాలా మంది బెదిరిస్తుండటంతో వారికి ధైర్యం చెప్పే క్రమంలోనే ఆయన ఆవేశంగా మాట్లాడారని మంత్రి సమర్థించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కార్యకర్తలు తమ బాధలు చెప్పుకున్నప్పుడు వారిలో భరోసా నింపేందుకు అలా స్పందించాల్సి వచ్చిందని తెలిపారు. శాంతికి విఘాతం కలిగించే ఆలోచనలు ఎవరు చేసినా తమ ప్రభుత్వం ఖండిస్తుందని, చట్టాన్ని అతిక్రమించే ఉద్దేశం ఎవరికీ లేదని మంత్రి స్పష్టం చేశారు. మిగతా 2లో



2లో

## 70 నియోజకవర్గాల్లో సమీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం చుట్టాం: పొంగులేటి

- విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్న పొంగులేటి
- ప్రత్యేక కల్లూరు నియోజకవర్గం ఏర్పాటు డీలిమిటేషన్ పై ఆధారపడి ఉంటుందని వ్యాఖ్య
- సత్తుపల్లి ప్రాంతంలో మూడు పెద్ద ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడి

## కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ: కేటీఆర్ కీలక ప్రకటన



2లో

# నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలన సాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య మంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క తదితర నేతలు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వాధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ప్రసంగించారు.



- అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీఎం
- నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శ

**దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం :** పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని విమర్శించారు. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నామని అన్నారు. గత సర్కారు పాలనతో పోలిస్తే ఈ ప్రజా ప్రభుత్వంలో దళితులకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పేదలకు నాణ్యమైన విద్య కోసం :** సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేద్కర్ మార్గదర్శనం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ, అంబేద్కర్ దేశానికి రెండు కళ్ల లాంటివారని కొనియాడారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారని, బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టామని, తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మిగతా 2లో



# ఆర్టికల్ 370 రద్దు తర్వాత పూర్తిగా అమల్లోకి రాజ్యాంగం

- దెహ్రాదూన్ పర్యటనలో ప్రధాని మోదీ
- ఢిల్లీ, దెహ్రాదూన్ ఎకనామిక్ కారిడార్ ప్రారంభం
- హరిద్వార్‌లో జరగనున్న కుంభమేళా సందర్భంగా ఉత్తరాఖండ్‌ను శుభ్రంగా ఉంచాలని పిలుపు

డాక్టర్ బీఆర్‌అంబేడ్కర్ ఆశయాల మేరకు రాజ్యాంగ గౌరవాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత దేశవ్యాప్తంగా రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలించిందని కొనియాడారు. మంగళవారం ఢిల్లీ-దెహ్రాదూన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమల్లో జాప్యం జరగడానికి వీల్లేదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

'ఈ రోజు అంబేడ్కర్ జయంతి. ఆయనకు నేను హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నా. అంబేడ్కర్ సామాజిక న్యాయానికి జీవితాంతం పోరాడారు. అదే దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. మౌలిక వసతులు, పరిశ్రమల అభివృద్ధి ద్వారా సమగ్ర ప్రగతి సాధ్యం అవుతుంది. ఆర్టికల్370 రద్దు తర్వాత రాజ్యాంగం మిగతా 2లో



## ఆర్టీసీ సమస్యలను పరిష్కరించుకుందాం.. సమ్మె వద్దు

ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లడం సరైన నిర్ణయం కాదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ బకాయిలైన పీఎఫ్ (రూ. 600 కోట్లు), సీసీఎస్ (రూ. 300 కోట్లు)లను భారీగా తగ్గించామని... 2,978 కొత్త బస్సులను ప్రవేశపెట్టామని తెలిపారు. 1,134 కారుణ్య నియామకాలు పూర్తి చేశామని, కొత్త ఉద్యోగాల భర్తీ తుది దశలో ఉందని వెల్లడించారు. ఇటీవల 2.1% డీఏ అమలు మిగతా 2లో

## అంబేద్కర్ అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారు: కవిత

- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన కవిత
- అంబేద్కర్ అంటేనే ధైర్యం అన్న కవిత
- తెలంగాణ ఏర్పడింది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అన్న కవిత
- అంబేద్కర్ అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారు: కవిత

2లో



## పశ్చిమాసియా శాంతి, సుస్థిరతల కోసం చైనా 4 పాయింట్ల ప్రతిపాదన



2లో

- అబుధాబి యువరాజుతో చైనా అధ్యక్షుడి భేటీ
- పశ్చిమాసియా శాంతి కోసం జిన్‌పింగ్ ప్రతిపాదన
- రెండు రోజుల చైనా పర్యటనలో రష్యా విదేశాంగ మంత్రి
- హర్మూజ్ ముట్టడిలో అమెరికా

## కరవు ఏర్పడితే దానికి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం: జీవన్ రెడ్డి



2లో

- తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదన్న జీవన్ రెడ్డి
- ప్రస్తుత అవసరాలకు మేడిగడ్డను పునరుద్ధరించడం ఒకటే మార్గమని సూచన
- తెలంగాణ పునర్నిర్మాణానికి కేసీఆర్ స్ఫూర్తిప్రదాత అని కితాబు



2లో

## రాజ్యాంగాన్ని బీజేపీ, ఆరెస్సెస్ ఆలోచనలు ధ్వంసం చేస్తున్నాయి

## అందరివాడు అంబేద్కర్ ఆయన దేశానికి చేసిన సేవలు

3లో



జాతీయ తెలుగు దినపత్రిక
తెహల్కా
ప్రతి వార్త సంచలనం



# నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది

మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని, పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని వెల్లడించారు.

**తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టం :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం సీట్లు పెంచుతామన్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తామని స్పష్టం చేశారు.

**దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర :** కేంద్ర నిబంధనలు పాటిస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తారా సీఎం ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవడంపై పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని అంబేద్కర్ చెప్పారని, రాజ్యాధికారం సాధించాలంటే సీట్ల సంఖ్య పెరగాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసి చూపిన రాష్ట్రం తెలంగాణ అని, జనగణనతో పాటు కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు. "గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమం అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసింది. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నాం. వెనుక నుంచి గోతులు తవ్వేవారిని మీరే ఏదో ఒకటి చేయకపోతే నష్టం జరుగుతుంది. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోంది".

# ఆర్టికల్ 370 రద్దు తర్వాత పూర్తిగా అమల్లోకి రాజ్యాంగం

పూర్తిగా అమల్లోకి వచ్చింది. మావోయిస్టు ప్రభావిత జిల్లాలు కూడా ఇప్పుడు రాజ్యాంగబద్ధంగా పనిచేస్తున్నాయి. ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలని మన రాజ్యాంగం మన నుంచి ఆశిస్తోంది. ఉత్తరాఖండ్ దీనిని ముందుకు తీసుకువెళ్లి దేశానికి ఒక మార్గాన్ని చూపింది' అని ప్రధాని మోదీ తెలిపారు.

**'2029 నుంచే అమలు కావాలి'**

నాలుగు దశాబ్దాల నిరీక్షణ తర్వాత పార్లమెంట్ నారీశక్తి వందన్ అదినియం ఆమోదించిందని ప్రధాని మోదీ తెలిపారు. 'మన సోదరీమణులు, అడబిడ్డల సంక్షేమం, రక్షణ, ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం అనేది డబుల్ సర్కార్ అత్యధిక ప్రాధాన్యాల్లో ఒకటి. శాసనసభలు, లోక్‌సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఖరారయ్యాయి. అన్ని పార్టీలు ముందుకొచ్చి ఈ గొప్ప బిల్లుకు మద్దతు ఇచ్చాయి. మహిళలకు లభించిన ఈ హక్కు అమల్లో జాప్యం జరగడానికి వీల్లేదు. 2029లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయి. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతూ ఉంటాయి. 2029 నుంచే ఈ రిజర్వేషన్లు అమలు కావాలి. ఇది దేశంలో ప్రతీ సోదరి, ఆడవిడ్డ కోరిక. మాతృశక్తి ఆకాంక్షను గౌరవిస్తూ ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చర్చలు జరుగుతాయి. మహిళలకు సంబంధించిన ఈ పనిని అన్ని పార్టీలు కలిసి ఏకాభిప్రాయంతో పూర్తి చేయాలి' అని ప్రధాని మోదీ తెలిపారు.

**దేవభూమిని శుభ్రంగా ఉంచండి : ప్రధాని మోదీ**

హరిద్వార్‌లో జరగబోయే కుంభమేళాను వైభవోపేతంగా, దివ్యంగా, పరిశుభ్రంగా నిర్వహించాలని కూడా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ప్లాస్టిక్ సీసాల కుప్పలు, చెత్తా చెదారం దేవభూమి పవిత్రతకు హాని కలిగిస్తున్నాయి. అందువల్ల, మన పుణ్యక్షేత్రాలైన దేవభూమి ప్రదేశాలను పరిశుభ్రంగా, అందంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. వచ్చే ఏడాది హరిద్వార్‌లో కుంభమేళా కూడా జరగనుంది. ఈ విశ్వాస సంగమాన్ని దివ్యంగా, వైభవంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు మనం అన్ని విధాలా కృషి చేయాలి' అని ప్రధాని మోదీ తెలిపారు.

**'ఏడాది పొడవునా టూరిజం అవసరం'**

ఉత్తరాఖండ్‌లో 12 నెలల పర్యటకం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమని ప్రధాని తెలిపారు. ముఖ్యంగా శీతాకాలంలో కూడా పర్యటకులను ఆకర్షించేలా రాష్ట్రం ముందుకు వస్తోందని చెప్పారు. వింటర్ టూరిజం, వింటర్ స్పోర్ట్స్, డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు ఉత్తరాఖండ్ ప్రముఖ కేంద్రంగా మారుతోందని పేర్కొన్నారు. ప్రధాని తన 2023 పర్యటనలో కైలాస్, ఓం పర్వత్ సందర్శించిన విషయాన్ని గుర్తుచేశారు. అప్పటి నుంచి యాత్రికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. స్థానికులకు ఉపాధి అవకాశాలను పెంచిందని తెలిపారు.

ఉత్తరాఖండ్ సహజ అందాలను, పవిత్రతను కాపాడితేనే పర్యటకం దీర్ఘకాలంగా అభివృద్ధి చెందుతుందని ప్రధాని పేర్కొన్నారు. దిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్ వల్ల ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం ఆరు గంటల నుంచి సుమారు 3 గంటలకు తగ్గనుంది. 213 కిలోమీటర్ల పొడవైన 6 వరుసల ఎకనామిక్ కారిడార్‌ను 12వేల కోట్లతో నిర్మించారు. మొదట సహారన్‌పూర్‌లో ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా నిర్మించిన ఎలివేటెడ్ సెక్షన్‌లో వన్యప్రాణుల కారిడార్‌ను ప్రధాని పరిశీలించారు. సహారన్‌పూర్, డెహ్రాడూన్ వీధుల్లో రోడ్ షో నిర్వహించారు. డెహ్రాడూన్ సమీపంలోని మా దత్ కాళీ ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అడ్డంగా నరుకుతామన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలపై శ్రీధర్ బాబు వివరణ

**అసలేం జరిగిందంటే?..**

మంథనిలో జరిగిన ఒక సమావేశంలో రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. "మంథనిలో ప్రతిరోజూ శ్రీధర్ బాబు ఉండకపోవచ్చు. కానీ కార్యకర్తలను ఎవరైనా బెదిరిస్తే మేము 2 గంటల్లో ఇక్కడికి వస్తాం. ఎవరైనా అడ్డంగా మాట్లాడితే వారిని అడ్డంగా నరుకుతాం" అని వ్యాఖ్యానించారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి హింసాత్మక వ్యాఖ్యలు చేయడం సరికాదంటూ విపక్షాలు మండిపడుతున్నాయి.

## ఆర్టీసీ సమస్యలను పరిష్కరించుకుందాం.. సమ్మె వద్దు: పొన్నం ప్రభాకర్

చేశామని, పీఆర్సీ పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల 90కి పైగా డిపోలు లాభాల్లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై ఉన్నత స్థాయి కమిటీ అధ్యయనం చేస్తోందని వివరించారు. విలీనం, యూనియన్ల గుర్తింపు మినహా మిగిలిన అన్ని అంశాలపై చర్చలకు తన తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మికులు సమ్మె ఆలోచన విరమించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం 'సంస్థ పరిరక్షణ-ఉద్యోగుల సంక్షేమం-ప్రయాణికుల సౌలభ్యం' అనే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. తమ డిమాండ్లు నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నిన్న ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది.

## అంబేద్కర్ అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారు: కవిత

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఫోరమ్ ఆధ్వర్యంలో కవిత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంబేద్కర్ అంటేనే ధైర్యం అని అన్నారు. పేదల తలరాతను మార్చగలిగే శక్తి భారత రాజ్యాంగానికి ఉందని పేర్కొన్నారు. అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్న అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం ప్రయత్నిద్దామని పిలుపునిచ్చారు. ఈరోజు తెలంగాణ ప్రత్యేక తెలంగాణగా ఏర్పడిందంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అని పేర్కొన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 3 లేకపోతే, ఆ రాజ్యాంగం మనకు శక్తిని ఇవ్వకపోతే తెలంగాణ ఉద్యమానికి నైతిక పునాది లేకపోయేదని అన్నారు. అంబేద్కర్ ఇచ్చిన ధైర్యంతో మనం ఈ ప్రభుత్వంపై కూడా పోరాడి పేదవారికి న్యాయం చేయాలనుకుంటున్నామని అన్నారు. ఈ భూమి మీద అంబేద్కర్ వ్యతిరేకులు ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి మాత్రమేనని ఆరోపించారు. ప్రభుత్వానికి ఇప్పటికైనా బుద్ధి రావాలని కవిత అన్నారు.

## బీహార్ నూతన ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి

బీహార్ తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకుడు సామ్రాట్ చౌదరి రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈరోజు నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీజేపీ శాసనసభా పక్షం సామ్రాట్ చౌదరిని తమ పార్టీ నేతగా ఎన్నుకుంది. దీనితో ఆయన రేపు ప్రమాణం చేయనున్నారు. మధ్యప్రదేశ్ మాజీ సీఎం, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ ఎన్నిక కోసం పరిశీలకుడిగా వచ్చారు. 1990లో ఆర్జేడీలో సామ్రాట్ చౌదరి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1999లో వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత ఆయన జేడీయూలో చేరారు. అనంతరం ఆయన బీజేపీలో చేరగా, కొన్నాళ్లకే 2018లో బీహార్ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2023 మార్చిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యారు. ఇప్పుడు బీహార్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన మొదటి బీజేపీ నేతగా ఆయన నిలవనున్నారు. ఆయన కుష్వాహా వర్గానికి చెందిన నాయకుడు. బీహార్‌లో యాదవుల తర్వాత కుష్వాహాల ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. బీహార్‌లో ఇప్పటి వరకు ఈ వర్గానికి చెందిన నాయకుడికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రాలేదు. సామ్రాట్ చౌదరిని పెద్ద నాయకుడిగా చేస్తానని బీహార్ ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ క్రమంలో తొలుత ఉపముఖ్యమంత్రిగా చేశారు. రేపు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## ఇరాన్-అమెరికా యుద్ధం ఎఫెక్ట్, భారత్ సహా వివిధ దేశాల్లో పేదరికంలోకి 88 లక్షలమంది



పశ్చిమాసియాలో రగులుతున్న యుద్ధం సామాన్యుడి బతుకుబండిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పెరిగిన ధరలు, సరఫరా గొలుసు అంతరాయల వల్ల భారతదేశంలో ఏకంగా 25 లక్షల మంది కొత్తగా పేదరికంలోకి వెళ్లే ప్రమాదం ఉందని యూఎన్‌డీపీ నివేదిక పేర్కొంది. ఈ సంక్షోభం మన దేశాన్ని, సామాన్యుడిని ఎలా ప్రభావితం చేయనుంది? అసలు నివేదిక ఏం చెబుతోంది? ఈ ప్రత్యేక కథనంలో చూద్దాం.

**సింహభాగం దక్షిణాసియా దేశ ప్రజలే! :** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. యుద్ధం ప్రభావం భారత్‌పై తీవ్రంగా ఉంటుందని యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(యూఎన్‌డీపీ) పేర్కొంది. 'మిలిటరీ ఎస్కలేషన్ ఇన్ ద మిడిల్ ఈస్ట్' పేరుతో ఓ నివేదికను విడుదల చేసిన యూఎన్‌డీపీ, యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా 88 లక్షల మంది కొత్తగా పేదరికంలోకి వెళ్లే ప్రమాదం ఉందని తెలిపింది. అందులో సింహభాగం దక్షిణాసియా దేశాల ప్రజలే ఉన్నారని స్పష్టం చేసింది.

**48 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని కోల్పోయే ప్రమాదం! :** చమురు దిగుమతుల కోసం పశ్చిమాసియాపై భారత్ ఎంతగా ఆధారపడుతుందన్న విషయం యూఎన్‌డీపీ నివేదిక మరోసారి గుర్తుచేసింది. భారత్ తన చమురు అవసరాల్లో 90 శాతానికి పైగా దిగుమతుల ద్వారా పొందుతోంది. ఇందులో 40 శాతం ముడి చమురు, 90 శాతం ఎల్‌పీజీ పశ్చిమాసియా నుంచే వస్తోంది. మరోవైపు, సరుకు రవాణా ఖర్చులు, బీమా ప్రీమియం పెరగడంతో దేశం నుంచి ఎగుమతి అయ్యే బాస్మతి బియ్యం, టీ, ఆభరణాలు, వస్త్రాలు వల్ల సుమారు 48 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని నివేదిక పేర్కొంది.

**భారత వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం :** అటు భారత వ్యవసాయ రంగంపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపుతోంది. జూన్‌లో ప్రారంభమయ్యే 'ఖరీఫ్' సీజన్‌కు పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఆటంకం కలిగించే అవకాశం ఉన్నట్లు యూఎన్‌డీపీ నివేదిక వెల్లడించింది. ఎరువుల దిగుమతుల్లో 45 శాతం పశ్చిమాసియా నుంచే వస్తోంది. దేశంలో యూరియా నిల్వలు ఉన్నప్పటికీ ఉద్రిక్తతలు కొనసాగితే రైతులకు ఎరువుల కొరత తప్పదు. ఇక గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న సుమారు 93 లక్షల మంది భారతీయుల ఉపాధిపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. అక్కడి ఆర్థిక కార్యకలాపాలు మందగిస్తే, వారు పంపే విదేశీ నగదు తగ్గి, వారి కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతాయి.

**పరిశ్రమలపైనా తీవ్ర ఒత్తిడి! :** ముడిసరుకుల ధరలు పెరగడం, సరఫరా గొలుసులో అంతరాయల వల్ల చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. మన దేశంలో 90 శాతం మంది ఉపాధి అసంఘటిత రంగంలోనే ఉంది. ఈ పరిస్థితుల వల్ల నిర్మాణ రంగం, రత్నాలు, ఆతిథ్య రంగాల్లోని కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది. మరోవైపు, సముద్ర మార్గాల్లో ఆటంకాల వల్ల వైద్య పరికరాల ముడిసరుకు ఖర్చులు 50 శాతం పెరిగే అవకాశం ఉంది. మందుల ధరలు ఇప్పటికే 10 నుంచి 15 శాతం పెరిగాయని నివేదిక పేర్కొంది. ఇది సామాన్యుడి ఆరోగ్య భద్రతకు పెద్ద ముప్పుగా మారుతోందని హెచ్చరించింది.

## పశ్చిమాసియా శాంతి, సుస్థిరతల కోసం చైనా 4 పాయింట్ల ప్రతిపాదన

ఇరాన్, అమెరికా – ఇజ్రాయెల్ సైనిక ఘర్షణ వేళ పశ్చిమాసియా ప్రాంత శాంతి, సుస్థిరతల కోసం చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ నాలుగు పాయింట్లను ప్రతిపాదించారు. శాంతియుత సహజీవన సూత్రానికి కట్టుబడి ఉండటం, దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం, అంతర్జాతీయ చట్టాలను పాటించడం, అభివృద్ధి – భద్రతలో దేశాలు పరస్పరం సమన్వయం చేసుకోవడం అనేవి ఆ నాలుగు పాయింట్లు. యూఏఈలోని అబుధాబి యువరాజు షేక్ ఖాలెద్ బిన్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ప్రస్తుతం చైనా పర్యటనలో ఉన్నారు. తాజాగా మంగళవారం రోజు బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్ వేదికగా అల్ నహ్యాన్‌తో షి జిన్‌పింగ్ భేటీ అయ్యారు. ఈసందర్భంగానే పశ్చిమాసియా శాంతి, సుస్థిరతల కోసం 4 పాయింట్లను జిన్‌పింగ్ ప్రతిపాదించారంటూ చైనా ప్రభుత్వ వార్తాసంస్థ జిన్హువా ఓ కథనాన్ని ప్రచురించింది.

**రష్యా విదేశాంగ మంత్రి కూడా చైనాలోనే!**

ఇక రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ కూడా రెండు రోజుల పర్యటన కోసం మంగళవారమే బీజింగ్‌కు చేరుకున్నారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో ఆయన భేటీ కానున్నారు. ఇరువురు ద్వైపాక్షిక అంశాలతో పాటు పశ్చిమాసియా సైనిక ఉద్రిక్తతలపై ప్రధానంగా చర్చించనున్నారు. పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తతలను తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలపైనా వీరు డిస్కస్ చేయనున్నారు. కీలకమైన హర్మూజ్ జలసంధిని అమెరికా నౌకాదళం ముట్టడించే ప్రక్రియ ఏప్రిల్ 13న ప్రారంభమైన తరుణంలో బీజింగ్‌లో రష్యా, చైనా విదేశాంగ మంత్రుల భేటీ, అబుధాబి యువరాజు చైనా పర్యటన అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. దీన్నిబట్టి పశ్చిమాసియా సైనిక ఘర్షణకు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనే దిశగా దౌత్యపరంగా చైనా పోషిస్తున్న ముఖ్యపాత్ర మరోసారి వెలుగులోకి వచ్చింది.

**హర్మూజ్ ముట్టడిలో అమెరికా : ఆందోళనలో చైనా**

హర్మూజ్ జలసంధి మీదుగా సప్లై అయ్యే ముడి చమురులో ఎక్కువ భాగం చైనాకే చేరుతుంటుంది. చైనా వినియోగించే మొత్తం ముడి చమురులో 38 నుంచి 45 శాతం హర్మూజ్ మీదుగానే ఆ దేశానికి సప్లై అవుతుంది. గత 31 ఏళ్లుగా ఇరాన్ ముడి చమురు, సహజ వాయువులపై అమెరికా ఆంక్షలు అమల్లో ఉన్నాయి. అయినా వాటిని పట్టించుకోకుండా ఇరాన్‌కు చెందిన ముడి చమురులో దాదాపు 80 నుంచి 90 శాతాన్ని ఒక్క చైనాయే కొంటోంది. ప్రతిరోజు ఇరాన్ నుంచి చైనాకు దాదాపు 1.38 నుంచి 1.46 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు సప్లై అవుతుంటుంది. హర్మూజ్ జలసంధి మీదుగానే ఇరాన్ ముడి చమురు చైనాకు చేరుతుంది. ఏప్రిల్ 13న హర్మూజ్ ముట్టడిని అమెరికా నౌకాదళం మొదలుపెట్టింది. హర్మూజ్ మీదుగా ఇరాన్ చేసే ముడి చమురు సప్లైలను అడ్డుకుంటామని అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ పరిణామంతో ఇరాన్ నుంచి తమ దేశానికి జరిగే ముడి చమురు సప్లైలకు అంతరాయం కలగొచ్చని చైనా ఆందోళన చెందుతోంది.

**అమెరికాకు ఇరాన్ మరో వార్నింగ్**

రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ చైనా పర్యటనకు బయలుదేరే ముందు (ఏప్రిల్ 13న) ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చితో ఫోన్ కాల్‌లో సంభాషించారు. ఏప్రిల్ 11, 12 తేదీల్లో పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా జరిగిన అమెరికా – ఇరాన్ శాంతి చర్చల వైఫల్యానికి దారితీసిన ప్రధాన కారణాలపై వారు చర్చించారు. ఇస్లామాబాద్‌లో చర్చలు విఫలమైన వెంటనే, ఏప్రిల్ 13న హర్మూజ్ జలసంధి ముట్టడిని అమెరికా నౌకాదళం మొదలుపెట్టిన అంశం కూడా ఈ ఫోన్ కాల్ సంభాషణలో ప్రస్తావనకు వచ్చింది. అవసరమైతే అమెరికా – ఇరాన్ చర్చలకు మధ్యవర్తిత్వం వహించేందుకు తాము సిద్ధమని అరాగ్చితో లవ్రోవ్ చెప్పినట్లు సమాచారం. హర్మూజ్ ముట్టడికి అమెరికా చేస్తున్న యత్నాలపై అరాగ్చి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ కవ్వింపు చర్యల వల్ల అంతర్జాతీయ శాంతి భద్రతలతో ముడిపడిన ప్రమాదకర పర్యవసానాలను అమెరికా ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అంతకు ముందు ఏప్రిల్ 12న ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఫోన్ కాల్‌లో మాట్లాడారు. వీరి సంభాషణలోనూ ఇస్లామాబాద్ చర్చల ఫలితమే ప్రధాన అంశంగా నిలిచింది.

## 70 నియోజకవర్గాల్లో సమీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం చుట్టాం: పొంగులేటి

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం, కల్లూరు మండలం చెన్నూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మొదటి విడతలో 70 నియోజకవర్గాల్లో రూ. 200 కోట్లతో ఈ సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు కేవలం శిలాఫలకాలకే పరిమితం కాకుండా, నిర్ణీత సమయంలోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కల్లూరును ప్రత్యేక నియోజకవర్గంగా మార్చడం అనేది కేంద్ర ప్రభుత్వం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన సమీకరణలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. సత్తుపల్లి ప్రాంతంలో మూడు పెద్ద ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని, పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల నిర్మాణాలను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

ఆర్థిక సవాళ్లు ఎదురైనా రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 బోనస్ వంటి పథకాలకు, విద్య, వైద్యానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్ అనుదీప్, అడిషనల్ కలెక్టర్ శ్రీజతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని బీజేపీ, ఆరెస్సెస్ ఆలోచనలు ధ్వంసం చేస్తున్నాయి: రాహుల్

- కాషాయ పార్టీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోంది
- బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోంది
- బంగాల్‌లో బీజేపీ ఓటు చోరీ చేసేందుకు మమతా ప్రభుత్వమే అవకాశం ఇచ్చింది రాహుల్ గాంధీ ఆరోపణలు

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతున్న తరుణంలో రాజకీయాలు వేడెక్కాయి. అధికార, విపక్షాలు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, బీజేపీ ఆరెస్సెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విద్వేషంతో నిండిన బీజేపీ, ఆరెస్సెస్ ఆలోచనలు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నాయని ఆరోపించారు. కాషాయ పార్టీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని విమర్శించారు. బంగాల్‌లోని ఉత్తర్‌దినాజ్‌పూర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

"బంగాల్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ పోరులో బీజేపీ పార్టీ ఉంది. వారిది విద్వేషపూరిత భావజాలం, హింసను ప్రేరేపిస్తారు. వారి ప్రధానమంత్రి కూడా ఒక రాజీ పడిన వ్యక్తి, అలాంటి వారి గురించి మాట్లాడాల్సిన అవసరమే లేదు. అదేవిధంగా, బంగాల్‌లో టీఎంసీ పార్టీ కూడా ఉంది. ఈ టీఎంసీ పార్టీయే బీజేపీకి దారి చూపిస్తోంది. ఒకవేళ టీఎంసీ తన బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించి ఉంటే, మీకు సరైన ఉపాధిని కల్పించి ఉంటే, ద్వేషాన్ని వ్యాప్తి చేయకుండా ఉండి ఉంటే, అప్పుడు ఇక్కడ బీజేపీకి చోటే ఉండేది కాదు. అసలు బంగాల్‌లో బీజేపీ ఎక్కడా కనిపించేది కూడా కాదు."

**'బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోంది'**

మరోవైపు, బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోందని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. బంగాల్‌లో బీజేపీ ఓటు చోరీ చేసేందుకు సీఎం మమతాబెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వమే అవకాశం ఇచ్చిందని దుయ్యబట్టారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన టీఎంసీ, ఆ పని చేయలేకపోయిందని విమర్శలు గుప్పించారు. ఐదు లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని సీఎం మమతా వాగ్దానం చేశారని, అయితే, రాష్ట్రంలో మాత్రం 84 లక్షల మంది యువత నిరుద్యోగ భృతి కోసం దరఖాస్తు చేసుకున్నారని ఆయన గుర్తుచేశారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ: కేటీఆర్ కీలక ప్రకటన

- ఏప్రిల్ 20న కేసీఆర్ అధ్యక్షతన జగిత్యాలలో బహిరంగ సభ నిర్వహించనున్నట్టు కేటీఆర్ వెల్లడి
- ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించబోతున్నట్టు ప్రకటన

మే, జూన్ నెలల్లో ప్రత్యక్ష పోరాటాలను ప్రారంభించనున్నట్టు వెల్లడి వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించింది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై రాబోయే పోరాటాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.

ఏప్రిల్ 20న జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అధినేత కేసీఆర్ హాజరుకానున్నారని కేటీఆర్ తెలిపారు. అనంతరం ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించబోతున్నట్టు వెల్లడించారు. మే, జూన్ నెలల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలపై తొలుత దృష్టి సారించబోతున్నట్లు స్పష్టం చేశారు.

కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఏయే ప్రాంతాల్లో ఏయే హామీలు ఇచ్చారో, తిరిగి అదే ప్రాంతాల్లో సభలు పెట్టి ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయాల కోసమే వాడుకుందని మండిపడ్డారు. అంబేద్కర్ పార్లమెంటుకు వెళ్లకుండా అడ్డుకోవడమే కాకుండా, ఆయనకు భారతరత్న ఇవ్వడంలోనూ, పార్లమెంటులో ఫొటో పెట్టడంలోనూ కాంగ్రెస్ నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించకుండా గేట్లు వేస్తే, తాము హెచ్చరించిన తర్వాతే గేట్లు తెరుచుకున్నాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీలు మోసపోయారని, వెయ్యికి పైగా గురుకులాల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ అరాచక పాలనపై బీఆర్ఎస్ గట్టిగా నిలదీస్తుందని అన్నారు.

## కరవు ఏర్పడితే దానికి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం: జీవన్ రెడ్డి

తెలంగాణలో భవిష్యత్తులో కరవు పరిస్థితులు ఏర్పడితే దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి హెచ్చరించారు. జగిత్యాలలో బీఆర్ఎస్ నేత హరిచరణ్ రావు నివాసంలో జరిగిన భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రాణహిత జలాల వినియోగానికి తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రస్తుత సాగునీటి అవసరాలకు మేడిగడ్డ ప్రాజెక్టును తక్షణమే పునరుద్ధరించడం ఒక్కటే మార్గమని సూచించారు. ఇప్పటికే మూడు వ్యవసాయ సీజన్లు గడిచిపోయాయని, జాప్యం చేస్తే రైతులకు తీరని నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ పునర్నిర్మాణానికి కేసీఆర్ స్ఫూర్తిప్రదాత అని, మేడిగడ్డలో చిన్న సాంకేతిక లోపాన్ని అడ్డం పెట్టుకుని ఆయనను దోషిగా చిత్రీకరించడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేడిగడ్డ పనులు పూర్తి చేయకపోతే రాబోయే కరవుకు కాంగ్రెస్ పార్టీయే జవాబుదారీ కావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# అందరివాడు అంబేద్కర్
# ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివి

........ గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**రాజనాల శ్రీహరి.**



భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ కేవలం దళిత నాయకుడు మాత్రమే కాదని ఆయన దేశంలోని ఉన్న అన్ని వర్గాల ప్రజలకు మార్గదర్శకుడని ఆయనను కేవలం కొన్ని వర్గాల ప్రజల మాత్రమే పరిమితం చేసే కుట్రలు ఈ దేశంలో జరుగుతున్నాయని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో 22 భాగాలు 8 షెడ్యూల్ 396 అధికరణలు ఉంటే అందులో కేవలం 12 అధికరణలు మాత్రమే ఎస్సీ ఎస్టీలకు అనుకూలంగా ఉన్నాయని మిగతా 384 అధికరణలు దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు ఇచ్చే విధంగా ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా దేశంలోని పుట్టిన ప్రతి వ్యక్తికి 18 సంవత్సరాలు నిండగానే ఓటు హక్కు తప్పనిసరి చేయడంలో అంబేద్కర్ పాత్ర చాలా ముఖ్యమైనదని ఓటు హక్కు కేవలం భూస్వాములకు మాత్రమే ఉండాలని అలాగే పన్ను కట్టే వాళ్లకు మాత్రమే ఉండాలని అలాగే సమాజంలో అగ్రకులాలకు మాత్రమే ఉండాలని అప్పటి నాయకులు అన్నప్పుడు దానిని అంబేద్కర్ సమర్ధించకుండా దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తి కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా 21 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు కల్పించాలని అప్పటి నాయకులతో పోరాడి ఓటు హక్కును సాధించి పెట్టిన ఘనత అంబేద్కర్కి మాత్రమే దక్కుతుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అంతేకాకుండా ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న దాదాపు 60 శాతం ఉన్న బీసీ వర్గాల ప్రజలకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం మొదట రిజర్వేషన్లు కల్పించిన ఘనత అంబేద్కర్ గారికి దక్కుతుందని అలాగే మండల కమిషన్ ఏర్పాటుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని జోగేంద్రనాథ్ మండల్ కమిషన్ దేశంలోని బీసీల యొక్క ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో బీసీల పాత్ర ఎలా ఉందో తెలుసుకోవడానికి ఏర్పాటు చేసి వారి స్థితిగతులు తెలుసుకున్న తర్వాత 27% రిజర్వేషన్లు మొదట బీసీలకే ఇచ్చిన మహానుభావుడు అంబేద్కర్ అని ఈరోజు వ్యాఖ్యానించారు. అంతేకాకుండా స్త్రీలకు సమాన హక్కులు కల్పించడంలో అంబేద్కర్ గారు చేసిన కృషి మరువలేనిదిగా వర్ణిస్తూ దేశ పార్లమెంట్లో హిందూ కోడ్ బిల్లు ప్రవేశపెట్టి పురుషులతో సమానంగా స్త్రీలకు ఆర్థిక రాజకీయ ఉపాధి అవకాశాలలో సమాన అవకాశాలు కల్పించే విధంగా చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నించగా అప్పటి నాయకులుగా చలామణి అవుతున్న వ్యక్తులు ఆ బిల్లు వీగిపోయేలాగా చేయడంతో మనస్థాపానికి గురైన అంబేద్కర్ గారు తన కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి స్త్రీల పక్షపాతిగా నిరూపణ చేసుకున్న మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు అంతేకాకుండా స్త్రీల కి ప్రసూతి 18 వారల సెలవులు ఇందులో ఎనిమిది వారాలు గర్భవతిగా ఉన్నప్పుడు మిగతా పది వారాలు డెలివరీ అయిన తర్వాత సెలవులు తీసుకుంటూ వారి జీవితం వచ్చే విధంగా చేసి స్త్రీ పక్షపాతిగా మరోసారి నిరూపణ చేసుకున్న మహనీయుడుగా చరిత్ర తెక్కిన వ్యక్తి అంబేద్కర్ గారిని తెలియజేశారు

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్క ర్ జయంతి వేడుకలు
# నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య.

**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** యాదగిరిగుట్ట పట్టణంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సం దర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అంబేద్కర్ విగ్రహాని కి పులామాలవేసి ఘనంగా నివా ళులర్పించారు.ఆ తర్వాత రోడ్డు భద్రతలో భాగం గా అవగహన కల్పించడం కోసం పోలీసు లఆధ్వర్యంలోనిర్వహించి న ప్రతిజ్ఞ చేశారు.ఈసందర్భంగా బీర్ల అయి లయ్య మాట్లాడుతూ... బాబా సాహెబ్ అంబేద్కర్ జయం తి సందర్భంగా ఆ యనకు ఘన నివాళులు అర్పిస్తున్నాను.భారత రా జ్యాంగరూపకర్తగా,సామాజిక న్యాయానికి మార్గదర్శిగా,అణగా రిన వర్గాల అభ్యున్నతికి జీవితా న్ని అంకితంచేసిన మహాను భావు డు డాక్టర్ అంబేద్కర్.చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న ప్పటి కీ,విద్యను ఆయుధంగా తీ సుకుని ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించి,భార తదేశానికి గొప్ప దిశానిర్దేశం చేశారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించేలారాజ్యాం గాన్ని రూపొం దించడం ఆ యన గొప్ప కృషి.





సమాజంలోఉన్న అసమానతల ను తొలగించేందుకు కులవ్యవస్థ కు వ్యతిరేకంగా ఆయనచేసిన పోరాటం ఎన్నటికీ మరువలేనిది. విద్య పొందండి,సంఘటి తమవం డి,పోరాడండి అనే ఆయన సందే శం నేటి యువతకు మార్గదర్శకం.ప్రభుత్వంకూడా అంబేద్కర్ ఆశ యాలకు అనుగుణంగా పేదలు, దళితులు,బీసీల అభివృద్ధికి అనే క సంక్షేమ కార్యక్రమాలను అమ లు చేస్తోంది. ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతోంది.యువత అంబేద్కర్ ఆశయాల నుస్ఫూర్తిగాతీసుకు నిచదువులో ముందుండి,సమాజానికి ఉపయో గపడేలా ఎదగాలి.సమానత్వం, సోదరభావం న్యాయం అనే విలు వలను మనజీవితంలోఆచరించా లి.చివరగా,మనమంద రం కలిసి అంబేద్కర్ ఆశయాలను సాధిం చాలన్నారు.

# డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో
# పాల్గొన్న శాసనసభ్యు లు కుంభం అనిల్ కుమా ర్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించు కొని ఈ రోజు భువ నగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిం చిన వేడుకల్లో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా హైదరాబాద్ చౌర స్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వర కు భారీ ర్యాలీ నిర్వహించగా ఈ ర్యాలీలో ఎమ్మెల్యేతో పాటు స్థాని క నాయకులు,కార్యకర్తలు,యువ త పెద్ద సంఖ్యలో పాల్గొని అంబే ద్కర్ జయంతి వేడుకలను ఉత్సా హంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకు న్న అనంతరం ఎ మ్మెల్యే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్య క్రమంలో వారు మాట్లాడుతూ... అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథమని కొనియాడారు.ఆయనఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం,సమానత్వం సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేసారు.ఈకార్యక్రమంలోఎమ్మెల్సీ నెల్లికం టి సత్యం,జిల్లా అధికారులు,చైర్మ న్లు,స్థానిక ప్రజాప్రతినిధులు,అన్ని పార్టీల నాయకులు,స్వచ్ఛంద సం స్థల ప్రతినిధులు,ప్రజలు పెద్ద సం ఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**యాదాద్రి భువనగిరి తేహెల్క న్యూస్:** తుర్కపల్లి మండలం లోని జేతు రం తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ విశ్వవిఖ్యాత,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించారు, వారు మాట్లాడుతూ... తరతరాల నుంచి అసమానతుల ను అణిచివేతలకు పోయినటు వంటి సబ్బండ వర్గ ప్రజల యొక్క బానిస సంఖ్యలను తెంచి రాజ్యాం గం రూపంలో హక్కులను అందిం చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ కృషి ఎనలేనిది,భారత రా జ్యాంగం రాకముందు క్షుద్రైనటు వంటి సంబంధాల ప్రజలు చదువు కునే హక్కు లేదు రాజకీయం చే సిన హక్కులేదు ఇలాంటి తరుణం లో రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించి ఉంటే గొప్పవ్యక్తి అంబేద్కర్,కరెన్సీనోటు పైన అంబేద్కర్ ఫోటోను ముద్రిం చాలని,రాజకీయం ద్వారా మాత్ర మే బతుకులు బాగుపడతాయి, శుద్ధులు రాజకీయంగా ముందుకు రావాలి అప్పుడే మన హక్కులు సాధించబడతాయి అని తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ,వార్డు సభ్యులు భద్రి నా యక్,శ్రీను నాయక్,బద్రీనాథ్ ఉప సర్పంచ్ సక్కుబాయి,సిబ్బంది అంగన్వాడి ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### తిరుమల శ్రీవారి దర్శనానికి 18 గంటలు.



**తిరుమల,తెహాల్కా న్యూస్ :** తిరుమలలో భక్తుల రద్దీ మోస్తారుగా ఉంది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి సుమారు 18 గంటల నుండి 20 గంటల సమయం పడుతుంది. శ్రీవారి దర్శనానికి ఏటిజి హెచ్ వరకు భక్తులు వేచి ఉన్నారు. సోమవారం మొత్తం 72.724 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 31.786 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. నిన్న శ్రీవారి ఉండి ఆదాయం రూ 4.59 కోట్లు నమోదయింది ఓం నమో వెంకటేశాయ.

### టీటీడీకీలక నిర్ణయం... దర్శనాలలో మార్పులు.



**తిరుమల,తెహాల్కా న్యూస్ :** వేసవి రద్దీ దృష్టి టీటీడీ కీలక నిర్మాలపై కసరత్తు పారవించాయి. మే 1 నుంచి విఐపి బ్రేక్ దర్శనాలు, ఎస్ఎస్సి టోకెన్ రద్దుచేసి వైకుంఠ ఏకాదశి నమూనా అమలు చేసే యోచనలో ఉన్నాయి. సాధారణ భక్తులకు ఎక్కువ దర్శనం కల్పించడమే లక్ష్యం ప్రస్తుతం 22-23 గంటల నిర్ణయం సమయ 8 - 12 గంటలకు తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. రోజుకు సుమారు 80 వేల మంది దర్శనం కల్పించడమే లక్ష్యంగా టీటీడీ నిర్ణయం తీసుకునింది ఓం నమో వెంకటేశాయ

### మంత్రాలయం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్
### 135, వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి






మంత్రాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన..ఎమ్మెల్యే.
విద్య సమానత్వం న్యాయం, ఇవే అంబేద్కర్ ఆశయాలు, వాటిని కొనసాగించడం మన బాధ్యత...
అంబేద్కర్ ఆశయాలు సమాజానికి స్ఫూర్తి దాయకం..ఎమ్మెల్యే వై. బాలానాగి రెడ్డి



**తిరుపతి, తెహాల్కా న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి సమసమాజ స్వాప్నికుడు భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా మహనీయుడికి ఘన నివాళులర్పించిన టీటీడీ మాజీ చైర్మన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి గారు..
తిరుపతిలో ని ఆర్టీసీ బస్టాండ్ కూడలి లో వున్నా అంబెద్కర్ గారి విగ్రహానికి వైస్సార్సీపీ నాయకులతో కలసి జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలతో నివాళులర్పించడం జరిగింది..ఇందులో ఎంపీ గురుమూర్తి గారు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం గారు, మాజీ మేయర్ శిరీష గారు, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు..

### తిరుపతి గంగమ్మ జాతర
### తొలి వారం ప్రారంభం



**తిరుపతి తెహాల్కా న్యూస్ :** తిరుపతి గ్రామ దేవత శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర మే నెలలో వారం రోజు పాటు ఘనంగా జరుగునుంది. జాతర ముందు మూడు వారాలు, జాతర తరువాత ఐదు వారాలు మూరు పొంగల్ పెట్టడం ఆనవాయితీ. ఇందులో భాగంగా తొలి వారం ప్రారంభం కావడంతో ప్రత్యేక అభిషేకాలు, వేషాల కారణాలు చేశారు భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకుంటున్నారు ఓంగంగమ్మ తల్లి

# మహనీయుల జయంతి జ్ఞాన పాదయాత్ర.





**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** తెలంగాణ పొలిటికల్ యువజన సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు తంగళ్ళపల్లి గిరిధరా చారి ఆధ్వర్యంలో 10 /4/2026 రోజున తొలి మలిదశ అమరుడు శ్రీకాంతచారి స్వగ్రామం నుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్కడి నుండి 27 గ్రామాల మీదుగా 100 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ మహనీయుల త్యాగాలను వారు బోధించిన విలువలను ప్రజల్లోకి తీసుకొని చైతన్యంచేయడం యు వత సామాజిక బాధ్యతను,స్వేచ్ఛ మానవత్వం సోదర భావం విలు వలను పెంపొందించడం అంటరా నితనం మూఢనమ్మకాలకు వ్యతి రేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకు రావడం యువత ఈ మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ మాఫియానుఅరికట్టాలని గ్రామాల లో మద్యం దుకాణాలు నివారిం చాలని ప్రజల్లో చైతన్యం కల్పించ డం ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దే శం ఇట్టి కార్యక్రమానికి మాజీ ఎం పీ బూర నర్సింహ గౌడ్ పాదయా త్రలో పాల్గొని సంఘీభావం తెలి పారు.

ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అ ధ్యక్షులు ఇంజమూరి రాము,జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగరి,మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు,తొర్రి సురేష్ జిల్లా మీడియా ఇంచార్జ్ సురుపం గా కుమార్,జిల్లా కోశాధికారి కుం చం రాజు,నామోజు రాజు చారి సహాయ కార్యదర్శులు పడిగం. శ్రీనివాస్ మహంకాళి సురేష్ చారి రాళ్ల బండి కృష్ణ చారి, చేన్నోజు నరహరి చారి ప్రచార కార్యదర్శి కారుగంటి ప్రేమ్ కుమార్,బండా రు బాబురావు,నవీన్ కుమార్ తరుణ్,తేజ్,శ్రీనాథ్,నగేష్ తదిత రులు పాల్గొన్నారు.

# అక్షరాన్ని ఆయుధంగా మార్చిన మహనీయుడు.

### భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

### --సి.పి.ఐ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి చుక్కయ్య.

**ఎల్బీనగర్, ఏప్రిల్ 14,తేహల్కాప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి,భారత దేశపు తొలి న్యాయ శాఖ మంత్రి, గొప్ప ఆర్థిక,సామాజిక తత్వవేత్త, బి.ఆర్. అంబేద్కర్ 135వ, జయంతి సందర్భంగా ఈరోజు నాగోల్ లోని సి.పి.ఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం ఎస్. ఏ.డాంగే భవన్లో ఉదతల మల్లేష్ అధ్యక్షతన జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సి.పి.ఐ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి చుక్కయ్య హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అంబేద్కర్ ఆశించిన విధంగా నేడు పాలకులు ప్రజలకు సేవ చేయడం లేదని రాజ్యాంగం ద్వారా కల్పించిన అనేక హక్కులు పాలకులు హరించు వేస్తున్నారని రాజ్యాంగం నేడు ప్రమాదంలో ఉందన్నారు,అందుకు నేటితరం చైతన్యవంతమై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు, మనువాదం ముసుగులో ప్రజలను తప్పుదోవ పట్టించి ఉచిత పథకాలతో బురిడీ కొట్టించే





అధికారంలోకి వస్తున్న పార్టీలు రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా చట్టాలు చేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు వీటిని ఎదుర్కోవాలంటే రాజ్యాంగం పైన అవగాహన కల్పించుకోవాలి, ముఖ్యంగా నేటితరం రాజ్యాంగం పుస్తకాన్ని చదవాలని,ప్రతి ఇంట్లో రాజ్యాంగం పుస్తకం ఉండాలని,అక్షరాన్ని ఆయుధంగా మార్చినమహనీయుడు అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని పిలుపునిచ్చారు,ఈ యొక్క కార్యక్రమంలో ఎర్రోళ్ల ఉషశ్రీ, కాటేపాక యాదయ్య,బి ప్రభాకర్,ఎండి అహ్మదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# భారతీయులు అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం గర్వకారణం.

### డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన -- మాజీ కార్పొరేటర్ చింతల

**ఎల్బీనగర్,నాగోల్, ఏప్రిల్ 14,తెహల్కాప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు ప్రతి భారతీయుడి జీవితంలో ఆచరణలోకి రావాలని వక్తలు పిలుపునిచ్చారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, విద్యా విస్తరణ, సామాజిక న్యాయం సాధనలో ఆయన చూపిన మార్గం ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నాగోల్ డివిజన్ పరిధిలో సర్వే నెంబర్ 58లోని ఆయన విగ్రహానికి నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఫతుల్లగూడలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రాంతం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా,



సామాజిక మార్పుకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. భారతదేశానికి సమగ్ర రాజ్యాంగాన్ని అందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహానుభావుడిగా ఆయనను కొనియాడారు.

ప్రత్యేకంగా యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు సూచించారు. సమానత్వం, సోదరభావం, న్యాయం అనే విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో స్థిరపడితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమని, భారతీయులు అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం గర్వకారణం. వారు అన్నారు.ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు యువజన సంఘం అధ్యక్షులు కాటేపాక రమేష్,కాలనీ అధ్యక్షులు కిషన్,విఘ్నేష్,పంగ గౌతమ్ కాటేపాక బాలేందర్,చాంద్ పాశ, ఎల్లయ్యా,బీజేపీ నాగోల్ డివిజన్ అధ్యక్షులు పంగ శ్రీకాంత్, పాల్వాయి సంజీవరెడ్డి,సిద్ధల ఐలయ్య,వస్పరి మల్లేష్,పంగ శ్యాం కుమార్,కేశిరెడ్డి పద్మ రెడ్డి,కాలంశెట్టి లయ,జక్క గీత రెడ్డి,గౌరీ,జూలూరి నరేష్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు వినోద్ యాదవ్,గోపాల్ శర్మ,శివ కుమార్,సంతోష్ కుమార్,రాజు గౌడ్,మునిందర్ తదితరులు పాల్గొన్నారు..

## బడంగ్‌పేట్‌లో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా ఉ అందెల శ్రీరాములు నివాళి

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 14 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్, బడంగ్‌పేట్ డివిజన్‌లో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉత్సవ కమిటీ సభ్యులు గట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి సామాజిక న్యాయం,సమానత్వం,రాజ్యాంగ పరిరక్షణకు మార్గదర్శకుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలు ప్రతి భారతీయుడి జీవితంలో ప్రతిబింబించాలని అన్నారు. సమాజంలోని



వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.అదేవిధంగా,ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంబేద్కర్ సిద్ధాంతాల ఆధారంగా దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని, సామాజిక న్యాయం,సమానత్వ సాధనలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి,నడికుడ యాదగిరి,సామ సంజీవ రెడ్డి,గుర్రం మల్లారెడ్డి,గౌర రమాదేవి శ్రీనివాస్,బంగారు అనిత ప్రభాకర్, చిత్రం శ్రీనివాస్,రేసు నరసింహారెడ్డి,దేశపాక జగన్, సామ సుధాకర్ రెడ్డి,బెల్దే జగదీశ్వర్ రాజు,మోర మహేందర్, లాలా సందీప్, మురళీధర్ రెడ్డి,ప్రవీణ్ గౌడ్ తదితరులు, మహిళా మోర్చా నాయకురాలు కావ్యతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు,

## అంబేద్కర్ జయంతి సందర్భంగా జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ఇంటికి కేఎల్ఆర్.



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 14 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్,మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి హాజరయ్యారు.గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ నివాసానికి వెళ్లి, అక్కడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మాజీ సర్పంచ్ & మాజీ ఎంపీటీసీ కావలి దశరథ, గణపురం రాజు (గ్రామ శాఖ అధ్యక్షులు), ఎండి అన్వర్ (గ్రామ శాఖ వైస్ ప్రెసిడెంట్), గాజులపల్లి నరసింహ, కొత్తపల్లి సిద్ధులు గౌడ్, కావలి శ్రీశైలం, ఎండి షాకెర్ (మండల్ ఎన్ఎస్ఈఐ ప్రెసిడెంట్), ఎండి అబ్బాస్ ఖాన్, కుండే ఈశ్వరయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నతుడు అంబేద్కర్.

### భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి -- లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్.



**ఎల్బీనగర్, ఏప్రిల్ 14,తేహల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** 135 జయంతి సందర్భంగా ఎల్బీనగర్ లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోబి.యన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్అంబేద్కర్ కి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి నేడు ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు,భారతరత్న, అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించి భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన అపర మేధావి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూప్రజాస్వామ్యాన్ని కాపాడేది రాజ్యాంగమేఅంటూ ఘనంగా నివాళులు అర్పిసున్నాను.ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత మేధావి, భారత రాజ్యాంగ రూపశిల్పి, సమ సమాజ స్వాప్నికుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు... అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆడాల రమేష్, కొంగరి మహేష్, మల్లెపాక యాదగిరి, సరస్వతీ, ప్రమీల, గౌరీ, రాణి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్మరణీయుడు.


### భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి -- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మెట్టు రవీందర్ గౌడ్.



**ఎల్బీనగర్, ఏప్రిల్ 14,తెహల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** 135 జయంతి సందర్భంగా ఎల్బీనగర్,సర్వే నంబర్ 58 లో డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మెట్టు రవీందర్ గౌడ్. బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి నేడు ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు,భారతరత్న, అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించి భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన అపర మేధావి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూప్రజాస్వామ్యాన్ని కాపాడేది రాజ్యాంగమేఅంటూ ఘనంగా నివాళులు అర్పిసున్నాను.ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత మేధావి, భారత రాజ్యాంగ రూపశిల్పి, సమ సమాజ స్వాప్నికుడు,శక్తివంతమైన రాజ్యాగాన్ని అందజేసిన, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్మరణీయుడు అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు..అని కొనియాడారు.

### సరైన ప్రణాళికతో కృషి చేస్తే విజయం వరిస్తుంది..

### శ్రీచైతన్య కళాశాల ఎగ్జిక్యూటివ్ డీన్ శ్రీవనారెడ్డి ..



**హైదరాబాద్ :ఏప్రిల్ 14;** విద్యార్థులు శ్రమ, పట్టుదలతో పాటు సరైనప్రణాళికతో కృషి చేస్తేనే విజయం వరిస్తుందనిశ్రీచైతన్య కళాశాల ఎగ్జిక్యూటివ్ డీన్ శ్రీవనారెడ్డి అన్నారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన అంబర్పేట, ఉప్పల్ ఐడీఏ శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు శరణ్య, జీవన, ఆర్న, తక్షిత కన్నా, నివేదిత, లాస్యప్రియ,హరిణి, సహస్ర, మౌనిక, విక్రాంత్ రెడ్డి, సాత్విక్, కీర్తన, పూజ తదితరులను ఆమె అభినందించి సన్మానించారు.అసోసియేట్ డీన్లు మణికంఠ,ఉదయకిరణ్, ఏజీఎంలు సతీష్ కుమార్, అంకిరెడ్డి, ప్రిన్సిపల్స్ సుజాత, వల్లీమాధవి,అరుణామాధురి, తిరుపతి, పరమేశ్, రమణారెడ్డి, సంతోష్, బాలరాజు, నరసింహ, భానుప్రకాష్, మహేశ్ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ.



**ఎల్బీనగర్, ఏప్రిల్ 14,తెహల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్** డీసీపీ మేడం ఎల్‌బీ నగర్ అనురాధ ఐపీఎస్ వారి పర్యవేక్షణలో 11:30 గంటలకు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఎల్.బీ.నగర్ ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించాము. ఈ కార్యక్రమంలో డీసీపీ మేడం ప్రజలతో లిరోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారు.

**మేము, భారతదేశ పౌరులం..**ఈ రోజున, ఏక సంకల్పంతో, ఏక స్వరంతో, ఈ క్రింది విధంగా గంభీరంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము:

మేము మా డ్రైవింగ్ ప్రవర్తనను నిరంతరం మెరుగుపరచుకుంటామని మరియు అన్ని ట్రాఫిక్ నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాము;మేము డ్రైవింగ్ లేదా రైడింగ్ చేసేటప్పుడు ఎల్లప్పుడూ సీట్ బెల్ట్ / హెల్మెట్ ధరిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాము; మేము నిర్దేశించిన వేగ పరిమితులను ఎన్నడూ మించబోమని ప్రతిజ్ఞ చేస్తున్నాము; మేము మద్యం లేదా మత్తు పదార్థాల ప్రభావంలో వాహనం నడపబోమని ప్రతిజ్ఞ చేస్తున్నాము;మేము వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్లు ఉపయోగించబోమని ప్రతిజ్ఞ చేస్తున్నాము; మేము పాదచారులకు మరియు సైకిల్ తొక్కేవారికి ప్రాధాన్యత ఇస్తామని, మరియు వారి మార్గాధికారాన్ని నిర్ధారిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాము; మేము ట్రాఫిక్ నియమాలకు అనుగుణంగా మాత్రమే వాహనాలను అధిగమిస్తామని మరియు మమ్మల్ని సురక్షితంగా అధిగమించే వాహనాలకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాము; మేము మా వాహనాన్ని మంచి స్థితిలో ఉంచుతామని, మరియు భీమా, డ్రైవింగ్ లైసెన్స్, కాలుష్య ధృవీకరణ పత్రం మరియు అన్ని చట్టబద్ధమైన పత్రాలు చెల్లుబాటులో మరియు తాజాగా ఉన్నాయని నిర్ధారించుకుంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాము;

రోడ్డు ప్రమాదాల సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని, తక్షణ సహాయం అందిస్తామని, మరియు ప్రమాద రహిత రహదారుల కోసం సమిష్టిగా కృషి చేస్తామని మేము ప్రతిజ్ఞ చేస్తున్నాము;మా కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహోద్యోగులు, పొరుగువారు మరియు సమాజంలోని ప్రజలందరిలో రహదారి భద్రతపై అవగాహన కల్పించడానికి మరియు బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తనను ప్రేరేపించడానికి మేము మరింతగా ప్రతిజ్ఞ చేస్తున్నాము; బాధ్యత, నిజాయితీ మరియు నిబద్ధతతో, మేము ఈ ప్రతిజ్ఞను బహిరంగంగా గంభీరంగా స్వీకరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సర్ ఎల్‌బీ నగర్, ఏసీపీ సర్ ఎల్‌బీ నగర్ మరియు ఎల్‌బీ నగర్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 200 మంది హాజరయ్యారు. ఇన్స్పెక్టర్ ఎల్.బీ.నగర్.

# ఐనకల్లులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**ఆస్పరి మండలం తెహల్కా న్యూస్:** సనాతన ధర్మ రక్షణతోనే ప్రపంచశాంతి కలుగుతుందని, తరతరాలనుండి సర్వేజనా సుఖినోభవంతు అనే ధ్యేయవాఖ్యమే సనాతన ధర్మంయొక్క మూలసిద్ధాంతమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. ఆస్పరి మండలం, ఐనకల్లు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా వారు ప్రారంబోపన్యాసం చేశారు. తదనంతరం కె. శివాజీరావు ఉపన్యశించారు. భజన మండలి అధ్యక్షులు కె. రామచంద్రాచారి, హార్మోనిష్టు యు. వీరేశ్, తబలిష్టు బి. ఉరుకుందు, యు. పవన్ కుమార్, గ్రామ పెద్దలు బోయ గోవిందు, నాగన్న, వెంకటేశ్, రామాంజనేయులు, తలారి వీరసేను, వి.నాగన్న, తిక్కస్వామి, కె. రామచంద్ర, పవన్, యు. సుధాకర్, యు. రంగన్న, యు. కృష్ణమూర్తి, ఫోటో గ్రాఫర్ ఆదినారాయణ, మల్లన్నతోపాటు భజన బృందం సభ్యులు పాల్గొన్నారు. భక్తాదులందరికీ గోవింద నామాలు, హనుమాన్ చాలీసా, శ్రీ రామ నామాలు కార్డులు పంచారు.




# అంబేద్కర్ స్ఫూర్తితో బి.సి వాటా సాధించాలి




**తెలంగాణ పెరిక సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ**

స్వాతంత్రం వచ్చి 80 ఏండ్లు కావస్తున్నా బి.సి లకు చట్టసభల్లో వాటా లేకపోవడం చాలా బాధాకరమని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో సకల సామాజిక రంగాల్లో బి.సి ల వాటా సాధించాలని తెలంగాణ పెరిక కుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆక రాధాకృష్ణ అన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా పెరిక సంఘం రాష్ట్ర నాయకులతో కలిసి హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఆయన మాట్లాడారు. బి.సి ఓట్లతో దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి బి.సి లకు తీరని అన్యాయం చేస్తుందని, ప్రతిపక్షంలో ఉన్నపుడు బి.సి జనగణన చేస్తామని, మోడీ ప్రధాని అయితే బి.సి రాజ్యం వస్తుందని నమ్మబలికి బి.సి లకు అన్యాయం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బి.సి లకు రిజర్వేషన్లు కల్పించడం కోసం కృషి చేస్తున్న రేవంత్ సర్కారుకు ఆధిపత్య కులాలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుపడడం దుర్మార్గమని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ చైర్మన్లు పటేల్ వనజ, ఏటిగడ్డ అరుణ లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి మహిళా బిల్లు అమలు మీద ఉన్న శ్రద్ధ బి.సి ల రిజర్వేషన్ల మీద లేదని అన్నారు. మహిళ బిల్లులో బహుజన కోటా లేకుండా అమలు చేస్తే దేశ వ్యాప్త ఉద్యమం చేస్తామని, బిజెపి వెంటనే మహిళా బిల్లులో బహుజన కోటా పెట్టాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ పెరిక సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారు చింతం లక్ష్మీనారాయణ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు సాయిని నరేందర్, రాష్ట్ర నాయకులు బేర కేదారి, డాక్టర్ చిరంశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్

**కూకట్ పల్లి న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 14** బాలానగర్ లో భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు బి. ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా జరిగిన వేడుకలకు తెలంగాణ దళిత సంక్షేమ సంగ నాయకుల ఆహ్వానం మేరకు సైబరాబాద్ మున్సిపల్ జనసేన పార్టీ కో ఆర్డినేటర్ శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ గారు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప దూరదృష్టి కలిగిన నాయకుడని, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే, అంబేద్కర్ గారు చూపిన సమానత్వం, విద్య, స్వాభిమానము మరియు సామాజిక న్యాయం అనే మార్గంలో నడుస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ గారి ఆలోచనలను అవగాహన చేసుకుని, దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, నాగేంద్ర, వేముల మహేష్, జెన్నీ సునీల్, పండుగ సూర్య, నరేశ్, ఎస్. సుధీర్, ఆర్. దీపక్, పోలెబోయిన శ్రీనివాస్, బండ్రెడ్డి రణదీప్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులురత్నపురం బలరాం ఆధ్వ ర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమం.



**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**భారతీయ జనతా పార్టీ పట్టణ అ ధ్యక్షులురత్నపురం బలరాం ఆధ్వ ర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది,బడుగు, బలహీన వర్గాల అభ్యు న్నతి కోసం డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయ మని మాజీ భువనగిరి పార్లిమెంట్ సభ్యులు,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షు లు బూర నర్సయ్య గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయం తి సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలోని వినాయక చౌరస్తా వ ద్ద అయినా విగ్రహంకి పార్టీ శ్రేణు లతో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘన త అంబేద్కర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. స్వేచ్ఛ,సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అ పారమని కొనియాడారు.దేశ స్వ పరిపాలనకు ఆదర్శంగా నిలిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దూ రదృష్టి గల నాయకుడని తెలి పారు, ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేంద ర్ గుప్తా,ఓ బి సి మోర్చా జిల్లా అ ధ్యక్షులు దుర్గాప్రతి లక్ష్మీనారాయ ణ,జిల్లాకార్యదర్శులు మేడి కోటేష్ వైజయంతి,ఆకుతోట రామకృష్ణ, కౌన్సిలర్లు బండారు స్వర్ణలత, భో జన శారద,తుమ్మల యాస్మిన్ నాగేష్,మండల అధ్యక్షులు సురేష్ రెడ్డి, జనగాం నరసింహ చారి,నల్ల మాస వెంకటేష్,పట్టణ ప్రధాన కా ర్యదర్శి రాళ్లబండి కృష్ణచారి,కొల్లో జు సతీష్,రత్నపురం శ్రీశైలం,కొలి చెలిమి మల్లికార్జున్,కానుకుంట్ల రమేష

# సామాజిక సమానత్వం కోసం అంబేద్కర్ మార్గంలో జాగృతి పయనం-కప్పాటి పాండురంగారెడ్డి





**తెహల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 14 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి ప్రధానంగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిక్సూచిగా నిలిచే రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు.కుల నిర్మూలన,సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి అపారమని తెలిపారు. "చదువుకో,సమీకరించు, పోరాడు"అనే ఆయన నినాదం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడమే అంబేద్కర్ లక్ష్యమని,ఆయన చూపిన మార్గంలోనే తెలంగాణ జాగృతి ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దూగంట్ల నరేష్,రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాము యాదవ్,మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి,మహిళా విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుల నిర్మూలనతోనే సమానత్వం సాధ్యం

## జల్‌పల్లిలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి



**తెహల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 14 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బాలాపూర్ మండలం,శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధి జల్‌పల్లి గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించి,అంబేద్కర్ గారి విగ్రహానికి అలాగే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి,జల్‌పల్లి డివిజన్ అధికారులు,శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మోహన్ బాబు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జాంగిర్,మాజీ కౌన్సిలర్లు బుడుమాల యాదగిరి, కె. లక్ష్మీనారాయణ,షేక్ అఫ్జల్,బీజేపీ నాయకులు గొరిగె మల్లేష్,డి.బాలరాజ్ గౌడ్,గౌర మురళి తదితరులు హాజరయ్యారు. అలాగే ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వై.దేవేందర్,ఇన్‌చార్జ్ వై.శివకుమార్, సీనియర్ నాయకులు,గ్రామ పెద్దలు,యువకులు మరియు జిహెచ్ఎంసి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూలన ద్వారానే సమానత్వం సాధ్యమవుతుందని,అదే అంబేద్కర్ ఆశయం అని పేర్కొన్నారు.

# పేదల కోసం రాజ్యాంగం రూపకల్పన చేసిన అధినేత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్

### మంత్రాలయం లో అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మంత్రాలయం తెహెల్కా న్యూస్ : –** పేదల కోసం రాజ్యాంగం రూపకల్పన చేసిన అధినేత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, మంత్రాలయం టీడీపీ ఇంచార్జి మాధవరం రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో జైభీమ్ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న , రామతీర్థం అమ్రేష్, ఏపి ఎమర్పియస్ నాయకులు ఏబు, నేపాల్, కెవిపిఎస్ నాయకులు జయరాజు, వైసీపీ నాయకులు జక్కయ్య , మద్రీ మారెప్ప ,తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలలో వేరు వేరు సమయాల్లో ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. వీరు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరి కి పూలమాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ముందుగా రామచంద్ర నగర్ లోని సీఎస్ఐ చర్చి నుండి ప్రత్యేక వాహనంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి పిల్లలు నృత్యాలు , డిజి సౌండ్ తో రాఘవేంద్ర కూడలి మీదుగా మఠం ముఖద్వారం నుంచి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ఊరేగించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసి సభ వేదికపై వారు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

పేదలపాలిట ఆశాజ్యోతి, అభాగ్యుల పాలిట భవిష్యత్ కాంతి, అసమానతలనే చీకటిని చీల్చి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగుల నింపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు .డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. ప్రతి దళితుడి పుస్తకంలో ఆయనో అక్షరం భారత జాతికి దిక్సూచిగా నిలిచి కోట్లాదిమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత, పాలనా ఆదక్షుడు, అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పతాకాలను రెపరెపలాడించిన ధన్యజీవి అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగ చరిత్రను రచించిన ప్రపంచం గర్వించదగిన మేధావి అంబేద్కర్ అని , అణగారిన వర్గాల హక్కుల సాధనకోసం అలుపెరుగక పోరాడిన యోధుడు చట్ట సభల్లో దళితుల స్వరాన్ని వినిపించిన అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదు, అతీత శక్తి ఒకలి ఉద్యమం, సామాజిక సమానత్వం

అంటరానితనం అనే మహమ్మారిని భారత సమాజం నుండి పారద్రోలడానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు బీంరెడ్డి, ఇన్చార్జ విశ్వనాథ్ రెడ్డి, మాధవరం రాజారెడ్డి, అన్ని ప్రజాసంఘాల నాయకులు , ఏపీ ఎమ్మార్పీఎస్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీ అంబేద్కర్ యువజన సమితి , తదితరులు పాల్గొన్నారు.







## అంబర్పేట్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎర్రబోలు నరసింహారెడ్డి



**హైదరాబాద్ :ఏప్రిల్ 14;**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని అంబర్పేట్ శ్రీ రమణ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి అంబర్పేట్ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి,పులిజాల గెలవయ్య, డాక్టర్ శిరీష ఓం ప్రకాష్ యాదవ్, సురేష్ గౌడ్ హాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతు అంబేద్కర్ ఆశయాలను, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తదితరలు పాల్గొన్నారు.

## తెలంగాణలో నిప్పుల వర్షం - ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్



తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. పగటిపూట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు నిప్పులు కురిపిస్తున్నారు. రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. నిన్న ఉమ్మడి నిజామాబాద్‌లో 42.4, ఆదిలాబాద్‌లో 42.3 ఉష్ణోగ్రతలు, ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో 41, ఖమ్మంలో 40.4 ఉష్ణోగ్రతలు, హైదరాబాద్‌లో 40.1 గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఒకవైపు ఎండ తీవ్రత మరోవైపు ఉక్కపోతతో జనం అల్లాడిపోతున్నారు.

ఆ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ : ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణశాఖ అధికారులు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఎల్లుండి నుంచి ఎండలు మరింత తారెత్తించనున్నాయని అధికారులు తెలిపారు. ఇవాళ ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, రేపు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ప్రకటించారు. ఎల్లుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఎల్లుండి నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు.

రాగల ఐదు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎండల తీవ్రత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాలతోపాటు హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు అరెంజీ హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. వడగాల్పుల తీవ్రత కూడా ఉత్తర తెలంగాణ జిల్లాలపైనా ఉంటుందంటుని అన్నారు.

"గత రెండు రోజులుగా ఎండ వేడిమి, తీవ్రత రోజురోజుకు పెరిగిపోతుంది. నిన్న ఎండ వేడిమితో పాటు గాలిలో తేమ శాతం పెరిగింది. అదిలాబాద్ జిల్లా 42 డిగ్రీల ఉష్ణతీవ్రత కొనసాగుతోంది. నిజామాబాద్ జిల్లా 42.4 డిగ్రీల ఉష్ణతీవ్రత కొనసాగుతోంది. హైదరాబాద్ నగరంలో గత మూడు రోజులుగా క్రమేపి పెరుగుతూ వచ్చింది. నగరంలో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న 5 రోజుల పాటు ఉష్ణోగ్రతపెరిగే అవకాశం ఉంది"- ధర్మరాజు, వాతావరణ శాఖ అధికారి

హైదరాబాద్‌లో ఈ ఏడాది తొలిసారిగా 40°Cజ దాటింది.

| | |
|---|---|
| హిమాయత్‌నగర్ | 40.6°C |
| ముషీరాబాద్ | 40.66°C |
| మెట్టుగూడ | 40.6°C |
| బేగంపేట్ | 40.5°C |
| మౌలాలీ | 40.5°C |
| హయత్‌నగర్ | 40.5°C |
| మలక్‌పేట | 40.5°C |
| ఉప్పల్ | 40.4°C |
| కాప్రా | 40.4°C |
| మియాపూర్ | 40.4°C |
| కార్వాన్ | 40.3°C |
| యూసుఫ్‌గూడ | 40.3°C |
| షేక్‌పేట | 40.2°C |
| రాజేంద్రనగర్ | 40.2°C |
| శేరిలింగంపల్లి | 40.1°C |

వచ్చే 6రోజుల్లో ఉష్ణోగ్రతలు 41-42°Cదాటవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు : -

వడ దెబ్బ నివారణకు జాగ్రత్తలు పాటించాలని ప్రకృతి విపత్తుల నిర్వహణ విభాగం సూచనలు ఇస్తోంది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల మధ్య వీలైనంత వరకు ఎండ నుంచి దూరంగా ఉండటం మంచిది.

తగినంత నీళ్లు లేదా జ్యూసులు లాంటివి ఎక్కువగా తీసుకోవాలి. శరీర ఉష్ణోగ్రత ఒక్కసారిగా 104 డిగ్రీల ఫారెన్‌హీట్ (40 డిగ్రీలకు చేరితే) వడదెబ్బ సోకినట్లుగా గుర్తించి వెంటనే హాస్పిటల్‌కు తరలించాలి.

పట్టణ ప్రాంతాల్లో కూల్ వార్డులు ఏర్పాటు చేసి, వడ దెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలి.

కార్మికులు మధ్యాహ్నం గంట లేదా రెండు గంటల పాటు నీడపట్టున విశ్రాంతి తీసుకోవడం ముఖ్యం.

పరిశ్రమలు, సంస్థల్లో పని చేసే కార్మికులకు రొటేషన్ పద్ధతిని అమలు చేయాలి.

వడదెబ్బ కారణంగా మృతి చెందితే ప్రభుత్వం పరిహారం అందిస్తుంది. దీనిని ఇటీవల రూ.50 వేల నుంచి రూ.4 లక్షలకు పెంచింది. మండల స్థాయిలోని రెవెన్యూ, పోలీసు, వైద్య శాఖల అధికారులతో కూడిన త్రిసభ్య కమిటీ వడదెబ్బ మరణాలను నిర్ధారిస్తుంది.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి : -

ఎండలో తప్పనిసరిగా బయటికి వెళ్లాలంటే టోపీ, గొడుగు, తెల్లని రుమాలు ధరించండి.

నీరు, ఇతర ద్రవ పదార్థాలు ఎక్కువ తీసుకోవాలి.

తెల్లని నూలు వస్త్రాలు ధరించడం ఉత్తమం.

కూల్ డ్రింక్స్, మత్తు పానీయాల జోలికి వెళ్లకూడదు.

# లోక్‌సభ స్థానాలు 850కు పెంపు!- డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు- మహిళా రిజర్వేషన్ల అమలుకు కేంద్రం సిద్ధం

### లోక్‌సభ స్థానాలు 850కు పెంపు!- డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు- మహిళా రిజర్వేషన్ల అమలుకు కేంద్రం సిద్ధం దేశంలోని చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు- 2011 జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ సీట్ల పెంచాలని బిల్లులో ప్రతిపాదించిన కేంద్రం- ఈనెల 16న లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న కేంద్రం



: దేశంలో మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే మూడు కీలక బిల్లులను ఈనెల 16న లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ 131వ రాజ్యాంగ చట్ట సవరణ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల సీట్ల పునర్విభజన జరగనుంది. లోక్‌సభలో ప్రస్తుతం 543 స్థానాలు ఉండగా ఆ సంఖ్యను గరిష్టంగా 850కి పెంచే అవకాశం ఉంది. ఇందులో రాష్ట్రాలకు 815 స్థానాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మరో 35 సీట్లు కేటాయించనున్నారు. తర్వాత ఈ చట్ట ప్రకారం లోక్‌సభ నియోజకవర్గాలపై డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేయనుంది. సుప్రీం కోర్టు ప్రస్తుత లేదా మాజీ న్యాయమూర్తి స్థాయి వ్యక్తి ఛైర్మన్‌గా ఈ కమిషన్ ఏర్పాటు కానుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ లేదా ఆయన ప్రతినిధి, సంబంధిత రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రతినిధి సభ్యులుగా ఉంటారు. కమిషన్‌కు సహాయ, సహకారాలను అందించేందుకు ప్రతి రాష్ట్రం నుంచి 10 మందిని సభ్యులుగా తీసుకుంటారు. ఆ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించే ఐదుగురు లోక్‌సభ సభ్యులు, ఐదుగురు శాసనసభ సభ్యులను సంబంధిత సభల స్పీకర్లు నామినేట్ చేస్తారు.

2011 జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ సీట్ల పెంపు

2011 జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ సీట్ల పెంచాలని బిల్లులో కేంద్రం ప్రతిపాదించింది. ఆ గణాంకాల ప్రకారమే ూజ, ూ, మహిళా రిజర్వేషన్లు ఖరారు అవుతాయన్న కేంద్రం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అంశాన్ని కూడా బిల్లులో చేర్చింది. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో వీలైనంత మేరకు మూడో వంతు సీట్లను మహిళలకు కేటాయించేలా కమిషన్ చర్యలు తీసుకుంటుందని కేంద్రం తెలిపింది. ఈ సీట్లలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు కూడా రిజర్వేషన్లు ఉంటాయని స్పష్టం చేసింది. రొటేషన్ విధానంలోనే రిజర్వేషన్లు అమలవుతాయని పేర్కొంది. మహిళలకు రిజర్వ్ చేసిన సీట్లను ఆయా రాష్ట్రాలు లేదా కేంద్రపాలిత ప్రాంతాల్లోని నియోజకవర్గాలకు రొటేషన్ పద్ధతిలో కేటాయిస్తారని తెలిపింది. నియోజకవర్గాల పునర్విభజనలో భౌగోళిక సమగ్రత, పరిపాలనా సరిహద్దులు, రవాణా సౌకర్యాలు వంటి అంశాలను డీలిమిటేషన్ కమిషన్ పరిగణనలోకి తీసుకుంటుందని కేంద్రం వెల్లడించింది.

33 శాతం మహిళా రిజర్వేషన్ల అమలే లక్ష్యం!

కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభల్లో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలును సులభతరం చేసేందుకు ఉద్దేశించిన కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు-2026'ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. లోక్‌సభలో, రాష్ట్రాల శాసనసభల్లో, అలాగే దిల్లీ , పుదుచ్చేరి, జమ్మూ కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ఈ బిల్లును ఉద్దేశించారు. ఈ బిల్లు ద్వారా అసెంబ్లీలు ఉన్న దిల్లీ, జమ్ముకశ్మీర్, పుదుచ్చేరికి సంబంధించిన 3 చట్టాలను సవరించనున్నారు. గవర్నమెంట్ ఆఫ్ యూనియన్ టెరిటరీస్ యాక్ట్-1963, గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ దిల్లీ యాక్ట్-1991, జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2019లో సవరణలు చేయనున్నారు. ఆయా శాసనసభల్లో నియోజకవర్గాల పునర్విభజన సహా 33 శాతం మహిళా రిజర్వేషన్ల అమలే లక్ష్యంగా ఈ సవరణలు చేయనున్నారు.

'వికసిత్ భారత్ఏ2047' లక్ష్యాలను సాధించడంలో ఈ బిల్లు కీలకం

చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడం, విధాన నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా దేశ నిర్మాణంలో వారికి అవకాశాలు కల్పించడం ఈ బిల్లు లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ నిర్ణయం 'వికసిత్ భారత్ఏ2047' లక్ష్యాలను సాధించడంలో ఎంతగానో దోహదపడుతుందని బిల్లు ఉద్దేశాలు, కారణాల వివరణలో కేంద్రం స్పష్టం చేసింది.

వారికి క్షమాపణలు చెప్పిన మోదీ- ూ+ ప్రోటోకాల్ వదిలి నూతన వధూవరులకు ఆశీస్సులు

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR, EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com